*Postal Regd. No. VSP-142/07-09*

## ✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

**CHRISTAVANAADU** *Telugu Fortnightly Circulated in Andhra Pradesh*

*17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION, BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

**RNI APTEL /2006/17980**
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 19 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 మే 16-31 పేజీలు : 8 వెల : రూ. 5/-



# న్యాయాధిపతి

(గత సంచిక తరువాయి...)

జైళ్ళ కెళ్ళినవారిలో ఎందరు మార్పు చెందుతున్నారో మనకు తెలియని విషయమేమీకాదు. అత్యధిక శాతం వారు విడుదలవ్వగానే షరామామూలుగానే పాతజీవితాలనే గడుపుట మనం చూస్తుంటాం. మనం నిర్మించుకున్న జైళ్ళు వాళ్ళ శరీరాలను సంవత్సరాలకొలది తమలో ఉంచుకొని తరువాత విడుదల చేస్తాయి. వారిని "మారుమనస్సు"పొందునట్లు చేయుట బహు కష్టం. మనస్సు మార్పు చెందిన వారే తమ బ్రతుకు కాలంలో మరలా అటువంటి నేరాలు చేయరు. మరి ఎప్పటికినీ లోక న్యాయాధిపతుల యెుద్ద కు తేబడరు. శిక్షింపబడునట్లు తీర్పు పొందరు. ప్రభువైన యేసుక్రీస్తు న్యాయాధిపతిగా అనేకులను ఎలా మారమని చెప్తూ మారుస్తున్నారో నేటి దినాలలో అందరకును తెలిసిన సంగతే. **ఎందరో దొంగలు, కరడుగట్టిన ఫాక్షన్ నేతలు, దోపిడీ దారులు, హంతకులు ఒకరేమిటి అనేక రకాల నేరస్థులు యేసును నమ్మి "సమాజంలోనే ఉంటూ" మారుమనస్సు పొంది గొప్పగా జీవిస్తున్నట్లు అనేక సాక్ష్యాలు కలవు.** ప్రభువును నమ్మిన వారెందరో తమకున్న "అనేక వ్యస నాలకు దూరమై" కుటుంబంలో శాంతి సమాధానాలతో ఉంటూ సాక్ష్యార్థంగా అనేక చోట్ల కనబడ్తుంటారు. ఇట్టి విధంగా అనేకుల జీవితాలలో ఆనందాలు వెల్లివిరి

**2లో...**



అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్ సర్వ సత్య మహాసభలు

6లో...



ప్రపంచ ప్రార్థనా దినం

2లో...

సంఘాలలో... కూటములలో...కాపరుల విశ్వాసుల బాధ్యత...

చాకిరేవు

5లో...

మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

7లో...

దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

3లో...

# ప్రాజెక్టులతో హరితాంధ్ర

## మంత్రి కొణతాల స్పష్టీకరణ



విశాఖపట్నం, హ్యూమన్‌న్యూస్ :రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులన్నీ పూర్తయితే 70 లక్షల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుందని వాణిజ్యపన్నుల శాఖామంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. కె.కోటపాడు మండలంలోని చౌడువాడ ప్రజాపథం గ్రామసభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే వచ్చే వందేళ్ల వరకూ రైతులకు సాగునీటి సమస్య ఉత్పన్నం కాదని, హరితాంధ్రప్రదేశ్‌గా మనరాష్ట్రం భాసిల్లుతుందని అన్నారు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి తొలి సంవత్సరం మూడువేల కోట్లు, మలి సంవత్సరం ఆరువేల కోట్లు, ఈ ఏడాది 10వేల కోట్లు, వచ్చే ఏడాది 12వేల కోట్ల చొప్పున కేటాయించామన్నారు. మూడువేల టిఎంసిల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నదని, దీన్ని అరికట్టేందుకు 12వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో రెండు లక్షల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుందని, విశాఖ నగరవాసుల దాహార్తి తీరుతుందని, పరిశ్రమలకు నీరు అందుతుందని అన్నారు. చింతపాలెం వద్ద నీరు వృథాగా పోకుండా చెక్‌డ్యామ్ నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే పూడి మంగపతిరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు కొణతాల స్పందిస్తూ వెంటనే ఆ స్థలాన్ని సర్వే చేసి నివేదిక తయారుచేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



**మూడేళ్ల పాలనను సమర్థవంతంగా పూర్తిచేసినరాష్ట్ర ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖరరెడ్డి గారికి క్రీస్తు యేసు నామమున శుభాసీశులు**

**- క్రైస్తవనాడు**

# ముత్యాలరాజుకు వైఎస్, బాబుల ప్రశంసలు



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: సివిల్ సర్వీస్ పరీక్షల్లో జాతీయ స్థాయి లో మొదటి ర్యాంకు సాధించిన కృష్ణా జిల్లా చిన్న గొల్లపాలెం గ్రామానికి చెందిన రేవు ముత్యాలరాజును రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, తెదేపా అధినేత చంద్రబాబు నాయు డు అభినందించారు. రాష్ట్రా నికి చెందిన ముత్యాలరాజు సివిల్స్‌లో మొదటి ర్యాంకు సాధించడం రాష్ట్రానికే గర్వకారణమని వారు కొనియాడారు. హైదరాబాద్‌లో తనను కలుసుకున్న ముత్యాల రాజుతో పాటుగా ఆయన తల్లిదండ్రులు, సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన రాష్ట్రానికి చెందిన ఇతరు లను సైతం వైఎస్ అభినందించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు.

ఢిల్లీలో వున్న చంద్రబాబు ముత్యాలరాజుకు ఫోన్‌చేసి అభినందిం చారు. 36 ఏళ్ల తరువాత తెలుగువారు సివిల్స్‌లో మొదటిస్థానంలో నిలవడం అపూర్వ మని కొనియాడారు. నేటి యువతకు ముత్యాలరాజు ఆదర్శ వంతంగా నిలుస్తారని పేర్కొన్నారు.

## ✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

*(మొదటి పేజీ తరువాయి...)*

యునట్లు కనబడుటకు కారణం బైబిల్లో ప్రభువైన యేసుక్రీస్తు పలికిన నిత్యజీవపు మాటలేనంటే కాదన గలవారెవరు!

**✶ అప్పటినుండి యేసు పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక "మారుమనస్సు" పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను.**

ఆ మాటలే ఎందర్నో లోకంలో శాంతికాముకులుగా మారుస్తున్నా యనుటలో ఎటువంటి సందేహమును లేదు. యేసుక్రీస్తు మనుష్యుల్ని కోరేది మనస్సు మార్చుకోమని, మతం మారమని కాదని చదువరులు గ్రహించుకోవాలి. నేటి దినాలలో క్రైస్తవులెవ్వరైననూ మతం మారారనుకొంటే అది బైబిలు ప్రకారం తప్పే సుమా! వారందరు తమ మనస్సులను ప్రభువు వాక్యం వైపు మరల్చుకొన్నవారని గ్రహించుకోవాలి.


క్రైస్తవులెవ్వరైనా ఏకగ్రీవంగా ఒప్పుకొనుటకు ఇష్టపడేది ఏమంటే ప్రభువైన యేసుక్రీస్తు తమ బ్రతుకులకు న్యాయాధిపతియని, ఆ న్యాయాధిపతియైన యేసుక్రీస్తుకే తమ మనస్సులు అంకితమని.

లోకంలో మంచిగా బ్రతుకుట మతం మార్చుకున్నంత మాత్రాన సాధ్యం కాదని, మనస్సు మారితే మంచిగా ఆలోచిస్తూ సుఖంగా బ్రతకవచ్చని తెలియనిదెవ్వరికి!

**✶ యెహోవా (తండ్రియైన దేవుడు) జనములకు తీర్పుతీర్చునాడు (న్యాయాధిపతి)**

ప్రియులారా! తండ్రియైన దేవుడెలా మనకు న్యాయాధిపతియో ఆయన కుమారుడును మన రక్షకుడైన యేసుక్రీస్తును న్యాయాధిపతియే అని గుర్తింపవవశ్యం. ఇందుకు తార్కాణంగా క్రింది వచనం చదివి గ్రహించుకుని ఆయనను న్యాయాధిపతిగా అందరును గుర్తించునట్లు ప్రకటించవలసిన బాధ్యత ప్రతి క్రైస్తవునిపై ఉందని గ్రహించాలి. ఇందుకు సాక్ష్యంగా దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును గూర్చి వ్రాయించిన లేఖనాలను మరికొన్నింటిని ధ్యానిస్తూ సాగుదాం.

**✶ దేవుడు సజీవులకును, మృతులకును న్యాయాధిపతిగా నియమించినవాడు ఈయనే (యేసుక్రీస్తే) అని ప్రజలకు ప్రకటించి దృఢసాక్ష్యమియ్యవలెనని మాకు**




**(అపోస్తలులకు) ఆజ్ఞాపించెను.**

పై వాక్యం మనకు యేసుక్రీస్తే న్యాయాధిపతియని స్పష్టపరుస్తుంది. అందునుబట్టి క్రైస్తవులందరు యేసుక్రీస్తును గూర్చి లోకానికి తీర్పుచేయు శక్తిగల న్యాయాధిపతియని ప్రకటింప నవశ్యం. లేఖనాధారాలను మరింత తెలుసుకొంటూ జ్ఞానయుక్తంగా అధికారంతో బోధింపవలసిన అవసరత మనకెంతైనా ఉంది. అలా ప్రకటించు ప్రతి క్రైస్తవులు లేఖనాలను అందుకనబడు క్రీస్తును గుర్తించి గౌరవించేవారని భావించాలి. దేవుడు న్యాయాధిపతియనియు ఆయన తనకుమారుడైన యేసుక్రీస్తును న్యాయాధిపతిగా లోకానికి నిర్ణయించినట్లును అనేక లేఖనాలు బైబిలునందు మనకు గోచరిస్తుంటాయి. మరొక లేఖనం చూద్దాం..

**✶ ఇకమీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను ఆపేక్షించు "వారందరికిని" అనుగ్రహించును.**

ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షతను కోరువారి అందరకును నీతి కిరీటము ఇస్తాడని వాగ్ధానము పొందిన వారే క్రైస్తవులు. అందరును ఆయన ప్రత్యక్షతను ఆపేక్షించాలంటే మనందరమును ఆయననుగూర్చి వ్రాయబడిన లేఖనాల ఆధారంగా ప్రకటింప బద్ధులం. కాబట్టి మనం భూమిపై ఉండగానే ఆయనను ప్రకటించి మహిమకరంగా జీవిద్దాం

అనేకులకు ఆదర్శప్రాయులుగా ఉండునట్లు మనలను మనవే విమర్శించుకుంటూ, సరిచేసుకుంటూ ప్రభువుకు మహిమ ఆపాదించే జీవితాలుగా మన బ్రతుకులను మలచుకొందాము

ప్రభువు అన్నివేళలా మనకటువంటి సహాయం దయచేయుచునేయున్నారు–ఆమెన్ (అట్లవునుగాక).

వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి




43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర, రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్ : 040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ ఐబిబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్ : 0870-3209080 9394608090, 93463 57360 |

# గ్రేటర్‌విశాఖలో ఘనంగా 'ప్రపంచ ప్రార్థనా దినం'



ఫోటోలు : 'క్రైస్తవనాడు' ప్రత్యేకం

క్రైస్తవనాడు ప్రతినిధి, గ్రేటర్‌విశాఖ : నక్కా కృపారావు ఆధ్వర్యంలో 2007 మే 27న గ్రేటర్‌విశాఖ సాగరతీరంలో ప్రపంచ ప్రార్థనా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రార్థనలో ప్రపంచ పరిపాలకుల, దేశనాయకుల, ప్రజల ఆయురారోగ్యాలను గూర్చి ప్రార్థించారు. అనేక అంశాలు దేశసౌభాగ్యాన్ని వెల్లివిరియజేయు వాటిని గూర్చియు ఏకగ్రీవంగా ప్రార్థించారు. సాగరతీరం ఎండాకాలం అందునా సాయంకాలం ప్రజలకు లోటేముంటుంది. వేలాది జనం మరియు విశ్వాసులతో సముద్రతీర ప్రాంతం నిండుకొంది. ప్రార్థనాంశములు క్రీస్తునెరుగని వారికి క్రొత్తగా అన్పించి ఆలోచింపజేయాలని తెలుస్తోంది. విశాఖలో క్రైస్తవనాయకులెందరో పాల్గొని విజయవంతం చేశారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ప్రార్థనా దినోత్సవం జరుగునట్లు నాయకుల ఆలోచనలు సాగాయి. ప్రార్థనా దినోత్సవాన్ని ఆద్యంతము క్రమంలో నడిపించిన నక్కా కృపారావు నాయకత్వ శైలిని గూర్చి అచ్చటెందరో చర్చించుకుంటూ సంతోషిస్తూ పొగిడారు.

## గమనిక

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

*కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.*

*సెల్ : 9849134647*

## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు
సెల్ నెం.9849134647, 9393121588, 9866113513

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

## క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 19 మే 16-31, 2007

☆ ☆ ☆

# సద్విమర్శ చేయండి !

ఆంధ్రాలో కొన్ని ప్రాంతాలలో కొందరికి 'క్రైస్తవనాడు'లో వ్రాయబడుచున్న కథనాలు నొప్పించాయని తెలుస్తోంది. వారు పత్రికను సంపూర్ణంగా చదవలేదని అందున్న దేవుని విషయాలు గ్రహించలేదని సులువుగా చెప్పొచ్చని వారి విమర్శలు విన్న పాఠకులెందరో సాక్ష్యమిస్తున్నారు. వ్రాయబడిన కథనాలేవైనా బైబిలునందున్న లేఖనాలను బట్టియేనని గ్రహించాలి. లేఖనాలకు అనుకూలంగా మనముండాలే గానీ లేఖనాలను మార్చలేమని అటువంటి వారెవరైనా గుర్తించాలి. సద్విమర్శ ఎవరు చేసినా స్వీకరిస్తాం! తగు జవాబిస్తాం!! కువిమర్శలు చేసినా మరేవిధంగానైనా బురదజల్లే ప్రయత్నాలు చేసినా త్రిప్పికొట్టగల లేఖనానుభవం సామర్థ్యం 'క్రైస్తవనాడు'కు ఉందని గుర్తెరగాలి. మిడిమిడి జ్ఞానంతో ఎవరైనా కువిమర్శలు చేస్తే వారి సంఘాలను, మీటింగులను 'క్రైస్తవనాడు' దర్శిస్తుంది. వారి బోధలను లేఖనానుసారంగా సరిచూస్తుంది. లేఖనానుకూలంగా ఉంటే ఘనపరుస్తుంది. లేకపోతే అదే అంశంపై వివరణ 'క్రైస్తవనాడు' తదుపరి సంచికలలో వివరిస్తుంది. పాఠకులే ఏది సరియైనదో నిర్ణయిస్తారు. సత్య నిరూపణకు 'క్రైస్తవనాడు' ఎల్లప్పుడును సిద్ధమే! 'క్రైస్తవనాడు' ప్రభువైన యేసుక్రీస్తును ఆశ్చర్యకర రీతిలో వివరిస్తుందని మీకనిపిస్తే సద్విమర్శ చేయండి! పత్రిక మరింత మేలుకరంగా వచ్చుటకు సహకరించండి. నూతన తలంపులు మీకు తెలిసినవి మనందరి మేలుకొరకై తెలియజేయండి. పత్రిక మరెన్నో నూతన అంశాలతో విరాజిల్లునట్లును, అనేకులకు ఆశీర్వాద కారణమగునట్లును ప్రార్థించండి. మీరు చేయు ప్రతి సద్విమర్శ 'క్రైస్తవనాడు' ఒక్కొక్క మెట్టు పైకెక్కుటకు దోహదపడుతుందని మేము భావిస్తాము. మరెందుకు ఆలస్యం. సద్విమర్శలతో ముంచెత్తండి! 'క్రైస్తవనాడు' ప్రథమ వార్షిక ప్రత్యేక సంచిక కొరకు ప్రార్థించండి. మా పనులకు బలం చేకూర్చండి. ఎన్నో విధాలుగా క్రీస్తును ప్రకటించు, ఘనపరచు పత్రిక 'క్రైస్తవనాడు' అని మేము సగర్వంగా చాటుతామని మాకెందరో ఉత్తరాలు, ఫోన్ల ద్వారా తెలియజేస్తున్నందుకు కృతజ్ఞులం. 'క్రైస్తవనాడు' వంటి పత్రిక క్రైస్తవలోకంలో ఇంతవరకూ రాలేదని ఇది మమ్ము ఎంతో ఆశ్చర్యానికి గురిచేస్తోందని చెప్తూ మాపై మీరందరు చూపుచున్న ప్రేమను బట్టి మనందరి తరపున దేవునికి స్తోత్రములు.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.

**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**7**

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

భూమి మీద ఒక వంతు నేల అయితే, మూడువంతులు సముద్రం. సముద్రాన్ని దేవుడు సృష్టించారని మనందరం నమ్ముతున్నాము. అలాగుననే మహానదులు, సరస్సులు మొదలగునవి కూడా సృష్టికర్త యొక్క దయచే అనుగ్రహింపబడినవనియు నమ్ముతున్నాం. వీటి సృష్టి ఎలా జరిగింది? ఎందుకు జరిగిందనే విషయంపై బైబిలు ఇచ్చునంత సమగ్ర సంపూర్ణ వివరణ మరే గ్రంథమును ఇవ్వలేదేమోననిపిస్తుంది. చదువరులెవరైనా బైబిలును చదివి లేఖనాలయందున్న దేవుని ఉద్దేశాలను ఒకచోట చేర్చి గ్రహిస్తే ప్రతి విషయానికి జవాబు ఇచ్చే గ్రంథమే బైబిలని ఇట్టే గ్రహిస్తారు. దీనిని గురించి దేవుడు తన గ్రంథమైన **బైబిల్**లో వ్రాశారు. అందరికి కలిగే ప్రశ్న ఇవన్నీ ఎలా పుట్టాయి? ఎప్పుడు ఏర్పడ్డాయి? వాటిని ఎవరైనా కలిగించారా? లేక వాటంతట అవే కలిగాయా? వీటన్నింటికీ శాస్త్రవేత్తలు ఇచ్చిన సమాధానం చదవండి.

**శాస్త్రవేత్తల మాట :** నదులలో చాలావరకు పర్వతాల నుండి ఆవిర్భవించినవే. ఎత్తయిన పర్వతాలపై శీతాకాలంలో ఏర్పడే మంచుగడ్డలు కరగడం వల్ల, వర్షపునీరు వల్ల నదీప్రవాహాలు స్థిరపడ్డాయి. ఇంకా సరస్సులు, భూమిలో నుండి పైకి ఉబికే నీటి చలమలు (స్ప్రింగ్స్) వల్ల కూడా కొన్ని నదులు ఏర్పడతాయి.పుట్టిన ప్రదేశం నుండి బయలుదేరినా, ప్రవహించినా, పోనుపోను వాటి వేగం ఉధృతమై భూమి రానురాను కోతకు గురికావడం వల్ల నదుల వెడల్పు, లోతు ఎక్కువవుతాయి. ప్రపంచంలో ప్రసిద్ధిపొందిన నాగరికతలన్నీ నదీతీరాల్లో అభివృద్ధి చెందినవే!

పైన చెప్పబడిన వివరణ శాస్త్రవేత్తల పరిశోధనా ఫలితం. చివరకు వారు ఇచ్చిన సమాధానం భూమి నుండి పుట్టాయని నదుల ఒడ్డున నాగరికత అభివృద్ధి చెందిందని చెప్పారు. శాస్త్రవేత్తలు ఏదైనా ఒక మాట చెప్పారంటే దానిని ఒకటికి పదిసార్లు పరిశోధిస్తేనే తప్ప చెప్పరు. ఎందుకంటే వారు చెప్పిన దాన్ని ప్రపంచం నమ్ముతుంది. మరి మనకైతే (క్రైస్తవులకైతే) **బైబిలే** ప్రామాణికం. తండ్రియైన దేవుడే ఈ భూమిని దానిలో ప్రతిదాన్ని సృజించారని మనం నమ్ముతాము.

మరి దేవుడు బైబిల్‌లో నదులను గూర్చి ఎక్కడైనా ప్రస్తావించారా? దేవుడు ఏదీ మరిచిపోడు. అన్నింటిని గూర్చి ఆయన మనకిచ్చిన దివ్యజ్ఞానగ్రంథమైన బైబిల్‌లో వ్రాయించారు.

**బైబిల్‌ను ధ్యానిస్తే....**

**దేవునిమాట :**


**✶ ఆయన కొండలోయలలో నీటిబుగ్గలను పుట్టించును. అవి మన్యములలో పారును. అవి అడవి జంతువులన్నింటికీ దాహమిచ్చును. వాటివలన అడవి గాడిదెలు దప్పి తీర్చుకొనును. వాటి ఒడ్డున ఆకాశపక్షులు వాసము చేయును. కొమ్మల నడుమ అవి సునాదము చేయును. తన గదులలో నుండి ఆయన కొండలకు జలధారలనిచ్చును.**

దేవుడు తన గ్రంథంలో ఎంత జ్ఞానాన్ని మనకోసం ఉంచారో చూశారా? కొండ లోయలలో నీటిబుగ్గను పుట్టించును అని అంటున్నారు. నదులు ఏవేవి చేయాలో చెప్పుతూ చివరిమాటలో తన గదులలో నుండి ఆయన కొండలకు జలధారల నిచ్చును అని చెబుతున్నారు. శాస్త్రవేత్తలు అంచనావేసి చెప్పితే దేవుడు ఖచ్చితంగా చెప్పారు.

(వచ్చే సంచికలో....)

- వై.ఎల్.రవిరాజు

# తక్కువ వ్యయంతో రోబో



తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురానికి చెందిన పెన్నాడ కీర్తి రామ్మోహన్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి అతి తక్కువ ఖర్చుతో రోబోను తయారుచేశాడు. యానాంలోని రీజెన్సీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (రిట్)లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ అంశంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఈ విద్యార్థి తయారుచేసిన ఈ రోబో రెండు సెంటీమీటర్ల నుంచి అడుగు వెడల్పు వరకు ఉండే వస్తువులను కదల్చుతుంది. పరిశ్రమలు, ఇళ్లలో వస్తువులను ఒకచోటి నుంచి మరోచోటకు తరలించేందుకు ఈ రోబోను ఉపయోగించవచ్చని దీని సృష్టికర్త చెబుతున్నాడు.

క్లైమోర్‌మైన్స్ వంటి పేలుడు పదార్థాల ఉనికిని తెలుసుకుని, వాటిని నిర్వీర్యం చేయడంలోనూ దీన్ని ఉపయోగించవచ్చన్నాడు. ఈ మరమనిషిలో అమర్చిన శక్తివంతమైన సీసీ కెమేరాతో ఫోటోలు కూడా తీసేవీలుంది. 100 మీటర్ల దూరం నుంచి రిమోట్ సంకేతాలతో దీన్ని పనిచేయించవచ్చు. రోబోను రూ.47,000 మొత్తంతోనే అతడు రూపొం దించాడు.

KSM


MARRIAGE BUREAU





TRAVELS

(Abroad Services)



గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు

D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. Phone : 0891 - 2520714, Cell :98850 73965

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

**ఫోన్ : 9849134647, 9393121588, 9866113513**

## ఎవర్ని మోసం చేస్తున్నాననుకుంటున్నావు?

1. దేవుని సన్నిధిలో 10 నిముషాలు మోకరించలేని నీవు, పక్కింటి వదిన గారితో, ముందింట్లో అన్నగారితో ఎన్నోగంటలు మాట్లాడే నీవు...
2. బైబిలు చదవడానికి పది నిముషాలు పెట్టలేని నీవు-న్యూస్‌పేపర్, నవలలు, పత్రికలు చదవడానికి గంటలు సమయం వెచ్చించేనీవు...
3. వారానికోసారి కనీసం గంటన్నరైనా ఆదివారం ఆరాధనలో కూర్చోలేని నీవు, రోజుకు నాలుగ్గంటలు చొప్పున వారానికి 28 గంటలు టీవీ ఎదురుగా కూర్చునే నీవు...
4. ఎన్ని సంవత్సరాలైనా నీ బిడ్డలకు 60 రూ॥లతో ఒక బైబిలు కొనలేని నీవు, నెలకు న్యూస్‌పేపర్లకు, పత్రికలకు ఎంతో ఖర్చు బెడుతూ..
5. వారానికోసారి పదిరూపాయలు కానుక ఇవ్వలేని నీవు ప్రతిరోజూ కూల్‌డ్రింకులు, బొండాలు, బజ్జీలు, పకోడీలకు ఎంతో ఖర్చు చేస్తూ...
6. వెయ్యి రూపాయలు చీరలు కట్టుకునేనీవు, నీ చర్చిలో నిరుపేద విధవరాలికి సంవత్సరానికి 100 రూ॥ల చీర ఒక్కటి కొనివ్వలేని నీవు...
7. పదోక్లాసు చదివే పిల్లలకు 20,000 ఖర్చు పెట్టేనీవు, ఒకపేద బైబిలు విద్యార్థికి నెలకు 50 రూ॥లు సహాయం చేయలేని నీవు....
8. వారానికోసారి గంటసేపు యూత్‌మీటింగ్‌లో కూర్చోలేని నీవు ప్రతీరో  నీవు...
9. సండే స్కూల్లో ఒక గంట కూర్చోలేని నీవు, ప్రతీరోజు ఎన్నోగంటలు క్రికెట్ ఆడుతూ నీవు...
10. లక్షల రూపాయలతో యిల్లు కట్టిన నీవు మీ చర్చి కట్టుకోవడానికి ఏమీ యివ్వలేని నీవు...

ఎవర్ని మోసం చేస్తున్నానను కుంటున్నావు?

- సైమన్‌డేనీ.

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ ఆ పైబడినదై ఉండాలి.**

సంప్రదించండి! బలపరచండి!!

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ. 600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**క్లుప్త ప్రకటనలు:**

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ. 300లకే ప్రచురిస్తాం.

**ఫోన్ : 9849134647, 9393121588, 9866113513**

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్నియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు

- ఎడిటర్



## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 6

# సంఘాలలో...కూటములలో... కాపరుల విశ్వాసుల బాధ్యత

సంఘాలలో సిద్ధాంతాలు, బోధలు ఒకేలా ఉంటే మనందరిలో ఐక్యత ఎప్పుడో వచ్చివుండేది. సంఘానికొక సిద్ధాంతం ఉండుట వలన ఒకరినొకరు విబేధించుకుంటున్నారు. దీనివల్ల ప్రభువుకు మహిమ ఆపాదించ బడుట లేదు. ఒకరిపై ఒకరు బురద జల్లుకొను స్థితికి కాపరులలో అనేకులు దిగజారిపోతున్నారని బహిరంగ చర్చలే అనేక చోట్ల జరుగుచున్నాయి. నేడు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలలో బైబిలుపై పట్టున్నవారును, అవగాహన చేసుకొనుటకు ఇష్టపడువారును ఎక్కువగానే కనబడుతున్నారు. కాబట్టి ముందున్న రోజుల్లోనైనా అందరు బైబిలుకు అనుకూలంగా ఐక్యత కలిగివుంటారని భావించవచ్చు. అటువంటి రోజులు ఇప్పుడే రావాలని అనేక క్రైస్తవులు కోరుచున్నారు. బోధకులలో ఘనులు అనుకున్నవారందరు క్రీస్తు మహిమ కొరకు తమను తాము తగ్గించుకుని సేవచేస్తే ఇదేమీ పెద్ద విషయం కాదని సంఘపెద్దలు, విశ్వాసులు భావిస్తున్నారు.

గొప్పవారం అనుకునే వారందరు ఆ గొప్ప మాకు క్రీస్తును బట్టియే వచ్చింది కానీ మా బట్టి మాకు రాలేదని ఎంత వేగిరంగా గ్రహిస్తే అంత మంచిదని అనుభవజ్ఞులు చెప్తుంటారు. ఆలోచిస్తే ఆ మాట నిజమేననిపిస్తుంది కదా!

**మనమంతా ఐక్యంగా ఉండి క్రీస్తును**

### లిటిల్‌ఫ్లాక్ సంఘం

**మన జీవితాలలో కనబరిస్తే క్రీస్తును అనుసరించని వారెవ్వరుంటారు ఇలలో. అందును బట్టి మా సంఘం మా సిద్ధాంతం గొప్పని కాకుండా, బైబిలు గొప్పదని అందు తనను కనబరచుకొను తండ్రియైన దేవుడు గొప్పని, ఆ దేవునిచే మహిమ పరచబడిన కుమారుడైన యేసుక్రీస్తు గొప్పని తలంచాలి.**

అలా తలచి వారిని తమ బ్రతుకు కాలంలో మహిమపరుస్తూ ప్రకటించాలి. అటువంటివిధంగా తలచని సంఘమైనా, క్రైస్తవులైనా క్రీస్తుకు ప్రయోజనం లేనివారిగానే మిగిలిపోతారనుట అతిశయోక్తి కాదు సుమా! మా సంఘం ఎత్తబడుతుంది, మీ సంఘం ఎత్తబడదు అని వాగ్వాదాలు పెట్టుకొనక అందరం ప్రభు రాకడలో ఎత్తబడాలి అనే కోరుకొనుట మేలు. ఆ విధమైన మనస్తత్వాలు మనందరిలో కలిగి క్రీస్తును బహుఘనంగా ప్రకటించి మన జీవనయాత్ర ముగించుకొనుటకు ఇష్టపడుదాం. మన సంఘాలు, వాటి చరిత్ర, వాటిపేరు ప్రతిష్టలు లోకంలో ఎంత గొప్పవైనా కావచ్చును కానీ క్రీస్తును తద్వారా పరలోకాన్ని పొందుటకు వాటి రికమండేషన్లు చెల్లవు, మన బ్రతుకుకాలంలో తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని

### యూదా సంఘం

'ఎరుగుటకే' సంఘాలనబడినవి వున్నవని గుర్తెరగాలి. వారిని తెలుసుకొనుటకు సాధనాలుగా మాత్రమే సంఘాలు ఉపయోగపడతాయి. నేడు గొప్పగా కట్టబడి సంఘమనిపించుకున్న ఏ కట్టడమైనా ఒకనాటికి కూలిపోతుంది కానీ, అదే కట్టడంలో క్రీస్తుకొరకు బ్రతికిన వ్యక్తి ఘనుడై అందరిచే గౌరవించబడి కొందరికైనా తన జీవితం ద్వారా సాక్ష్యం చూపించి ఆత్మను రక్షించుకుని ప్రభువు చెంతకు చేరుతాడు. లోకంలో మనం కట్టిన కట్టడం ఎందుకూ పనికిరాదు ఒకనాటికి. అదే దేవుని కట్టడమైన మన శరీరం నశించినా తన క్రియలను లోకానికి రుజువుగా ఉంచుతుంది. ఆత్మను పరమునకు పంపుతుంది. అందువల్ల దేవుని కట్టడమైన మన శరీరమే గొప్ప దేవాలయమని అందున్న మనం దేవునికై చేయవలసినవి భూమిపై ఉండగానే సంపూర్ణంగా చేయాలని గుర్తెరుగుదాం. మనమలా జీవిస్తే అదే మాదిరికరంగా మన తరువాత తరము వారును అనుసరించుటకు అవకాశముంటుందని గ్రహించుకుందాం!

కాబట్టి ప్రియులారా! మన సంఘాలు, సిద్ధాంతాలు పరమునకు మనల్ని చేర్చవని గుర్తుంచుకుందాము. విశ్వాసులందరు తమ

### బైబిల్ మిషన్

సంఘం గొప్పదని, తమ కాపరి గొప్పవాడని ఆలోచించుట తప్పు సుమా! మనల్ని మార్చి నడుపుచున్న ప్రభువైన యేసుక్రీస్తు గొప్పవారని గుర్తించాలి. అలా గుర్తించిన ప్రతివారు ఆనందంగానే అందరిని సమదృష్టితో పలుకరిస్తారు. మేము ఘనులం అనుకున్నవారెందరో ఎందుకూ పనికిరానివారిగా మారిన వైనాలు మనమెన్నో చూస్తుంటాం. వాటి ద్వారా మనమెంతో నేర్చుకోవాలి. మన జీవితాలను మలచుకోవాలి.

**✶ ఈ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము. కావున దేహమందున్నను దేహమును విడిచినను ఆయనకిష్టులమై యుండవలెనని మిగుల ఆపేక్షించుచున్నాను.**

ప్రియులారా, పై వాక్యభావం మన బతుకుకాలంలో ఎన్నడును మరువరాదు. మరవక బ్రతికితిమా... మన బ్రతుకు ధన్యమైనట్లే. క్రీస్తువారమని చెప్పుకొను ఎవరైనా పై వాక్యం ఎల్లప్పుడును నెమరువేసుకోవాలి. అలా జీవించని ఎవరైనా క్రీస్తును తమ బ్రతుకు తెరువుకు వాడుకున్నవారిగానే మిగిలిపోతారు. వీరిని గూర్చి దేవుడు తన గ్రంథంలో వ్రాయించిన ఈ క్రింది వచనం

### ఎఫ్రాతా సంఘం

సరిపోతున్నట్లనిపిస్తుంది చదవండి.

**✶ వారు నోటితో ఎంతో ప్రేమ కనుపరుచుదురు గానీ వారి హృదయము "లాభమును" ఆపేక్షించుచున్నది.**

చూశారా దేవుని లేఖనాలు మన బ్రతుకులను ఎంతగా శాసిస్తూ క్రమపరుస్తున్నాయో. వాటిని మన బ్రతుకుకాలంలో ఘనపర్చామా మనకిక తిరుగులేదు. మరచామా లోకం మనల్ని మరచిపోతుందని బహుజాగ్రత్త కలిగి జీవిద్దాం. ఘనమైన జీవితాలు మనం పొందాలంటే లేఖనాలను అనుసరించుట తప్ప మరే మార్గం లేదు. బైబిలే మనకు మార్గదర్శకం కావాలే కానీ సంఘాలు, వాటి సిద్ధాంతాలు కారాదు సుమా! బైబిలుకు అనుకూలంగా వున్న సంఘమేదైనా వర్థిల్లుతుందనుటలో మనకెటువంటి సందేహముండరాదు. వ్రాయబడుచున్నవేవైనా మనందరిని క్రీస్తులో బలపరిచి ఐక్యపరచుటకేయని మా అభిప్రాయం. మీరును, మీమీ అభిప్రాయాలు తెలియజేయుటకును, ప్రచురించుటకొనుటకును 'క్రైస్తవనాడు' సహకరిస్తుంది.

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

# తెలుసుకుందాం!

- ❖ ఒలింపిక్ పోటీల్లో ఇచ్చే స్వర్ణపతకాల్లో స్వర్ణం పాలు కొంతే, వెండి పతకాలకు బంగారుపూత పూస్తారంతే!
- ❖ ఐన్‌స్టీన్ ఆఖరి క్షణాల్లో ఏమన్నాడో చరిత్రకు అందకుండా పోయింది. మరణానికి ముందు ఆసుపత్రిలో ఆయన పక్కన వున్న నర్సుకు జర్మన్ భాష రాదు.
- ❖ 1979వ సంవత్సరంలో సహారా ఎడారిలో మంచు కురిసింది.
- ❖ ప్రతి నిముషానికి ప్రపంచవ్యాప్తంగా కనీసం 47 బైబిళ్లు అమ్మడం గానీ, పంపిణీ చేయడం గానీ జరుగుతోందట!
- ❖ గురు (జూపిటర్) గ్రహానికున్న నాలుగు ఉపగ్రహాలను గెలీలియో గెలీలీ 1610 జనవరి 7న కనుగొన్నాడు. ఆ నాలుగూ "గెలీలియో మూన్స్"గా ప్రసిద్ధిపొందాయి.
- ❖ ఫిబ్రవరి 28 నేషనల్ సైన్స్‌డే. రామన్ ఎఫెక్ట్స్ కనిపెట్టిన రోజు. దీన్ని 1928లో కనుగొన్నారు.
- ❖ తాజా యాపిల్లో పావువంతు గాలి ఉంటుంది. అందుకే నీటి మీద తేలుతుంది.
- ❖ ప్రపంచంలో ఒక్క ఎడారి కూడా లేని ఖండం ఐరోపా.
- ❖ సగటు మనిషి తన జీవిత కాలంలో భుజించే ఆహార పరిమాణం ఆరు ఏనుగుల బరువుకు సమానం.
- ❖ మన శరీరంలో రక్తం రోజూ సుమారు లక్ష కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది.
- ❖ అంటార్కిటికా ఏ దేశానికీ చెందదు.
- ❖ డాల్ఫిన్‌లు నిద్రించేటప్పుడు రక్షణ కోసం ఒక కన్ను తెరచివుంచి, వృత్తాకారంలో ఈదుతుంటాయి. కొంతసమయం తరువాత వ్యతిరేకదిశలో ఈదుతూ రెండో కన్ను తెరుస్తాయి.
- ❖ హిట్లర్ శాఖాహారి.
- ❖ మామూలుగా మాట్లాడినప్పటి కన్నా గుసగుసలాడినప్పుడు గొంతు కండరాల మీద ఎక్కువ ఒత్తిడి కలుగుతుంది.
- ❖ గర్భస్థ శిశువుకు 18 వారాల వయసులో వేలిముద్రలు ఏర్పడతాయి.
- ❖ నీటి బరువులో 98 శాతం ఆక్సిజన్‌దే!
- ❖ ఎరుపు రంగును తదేకంగా చూడటం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది.
- ❖ అనకొండకు విషముండదు. 9 మీటర్లు పెరిగే దక్షిణ అమెరికా పాము తన శరీరంతో చుట్టేసి చంపుతుంది.
- ❖ ప్రపంచంలో ఎక్కువమందికి ఉండేపేరు 'మహమ్మద్'.
- ❖ ప్రపంచంలోని జనాభా కన్నా మనిషి నోట్లో వున్న బ్యాక్టీరియా ఎక్కువ.
- ❖ సాధారణ పురుషుడు రోజుకు 2000 పదాలు మాట్లాడితే, సాధారణ మహిళ 7000 పదాలు పలుకుతుంది.
- ❖ మరణం ఆసన్నమైనప్పుడు మనుషులు ముందుగా చూపు కోల్పోతారు. తరువాత వరుసగా రుచి, వాసన, స్పర్శ, వినికిడి శక్తిపోతాయట!
- ❖ జీవితకాలంలో మనిషి కలలు కంటూ సగటును ఐదేళ్లు గడుపుతాడు.
- ❖ మనిషి తొడ ఎముకలు కాంక్రీటు కన్నా దృఢమైనవి.

## శ్రమల్లో - క్రీస్తులో నూతన జీవితము పొందుకో..

- మాదం భాస్కర్, కడప

ప్రియ మిత్రుడా!
యేసు నెరుగని అన్యుడా!
కఠిన హృదయంగల నామకార్థపు క్రైస్తవుడా!
కన్నులుండీ చూడలేని అంధుడా!
కరుణలేని కామాంధుడా...!

చూడుమా ఆ కల్వరిని
యోచించుమా ఆ శ్రమలని
వేడుమా ఆ క్రీస్తుని
కోరుమా ఆ ప్రభుసన్నిధిని
చేరుమా ఆ పెన్నిధిని..

కాపరి ఉపకాపరి
ఉపకారి అపకారి
షావుకారి బికారి
గురిలేని సోమరి చదివే చదువరి
నీ వెవరివైనా సరి పర్వాలేదు మరి

ఇందు ఎందులో-
తప్పి పోయావో చూసుకో
తప్పు తెలుసుకో
క్రీస్తులో సరిచేసుకో
భౌతికంగా మేలుకో! ఆత్మీయంగా మేలుకో!!
హృదయంలో నీవు తలంచిన మోసపు తలంపులే
క్రీస్తు తలకు ముళ్ళ కిరీట మల్లించెన్

చేతులతో నీవు చేసిన దోషములే
యేసు చేతులలో సీలలు కొట్టించెన్
కాళ్లతో నీవు చేసిన కాని పనులే
క్రీస్తు కాళ్లలో మేకులు దిగ గొట్టించెన్

శరీరముతో నీవు చేసిన కార్యములే
క్రీస్తు శరీరమును గాయాలపాలు గావించెన్
వ్యభిచారముతో నీవు చేసిన పాపములే
యేసును వ్యసనాక్రాంతుడిగా మార్చెన్
త్రాగిన మత్తులో నీవు చేసిన త్రాగుబోతుపనులే
యేసుకు సిలువలో చేదు చిరకనందించెన్
ఒళ్లు తెలియని నీ అపవిత్ర ప్రవర్తనే
యేసు ఒళ్లంతా రక్తధారలై ప్రవహింపజేసెన్

కల్మషంతో నిండిన నీ మనసు నిమిత్తమే
యేసు కన్నీరు విడిచెన్
శోధించబడినా నేరమెన్నడు ఎరుగని ఆ నీతిమంతుడే
నీ కొరకు నేరస్తుడిగా సిలువలో వ్రేలాడెన్
అక్రమాలతో నిండిపోయిన నీ కొరకే
అక్రమ కారులలో ఒకడుగాపెంచబడెన్
నిన్ను ఉత్తమ వ్యక్తిగా తీర్చిదిద్దుటకే
అత్యుత్తముడైన ప్రభువు తనమీద ఉమ్మివేయించుకొనెన్
సమస్త పాపములు చేసిన నీ కొరకే
ఏ పాపములేని పరిశుద్ధుడైన యవ్వన పురుషుడు
పాపిగా చిత్రీకరించబడెన్.
ఇహలోకంలో ఇన్ని చేస్తావని తెలిసినా...
నిన్ను రక్షించుటకే యేసు నరుడిగా జన్మించెన్
నిను పరిపూర్ణుడిగా మార్చుటకే శాంతి
స్వరూపుడైన క్రీస్తు మరణించెన్.
నిను నిత్యము జీవింపచేయుటకే
మృత్యుంజయుడై తిరిగిలేచెన్
నిను పరలోకము చేర్చుటకే ఇంత గొప్ప త్యాగము చేసెన్
నీకెంతైనా నమ్మదగిన దైవముగా ఉండుటకే
ఇపుడు పిలుచుచుండెన్

అందుకే నీ బ్రతుకునికనైనా మార్చుకొనుము
ఇదే నీకు అనుకూల సమయము
ఇదే నీకు రక్షణ దినము
నేడే అందుకొనుము ఈ శుభ సందేశము
నేడే పొందు కొనుము కల్వరి క్రీస్తునుండి
ఈ నూతన జీవితము.

## అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్

## ముఖ్యప్రసంగీకులుగా గ్రేటర్‌విశాఖలో సర్వ సత్య మహాసభలు



బైబిల్ స్టడీలో ప్రభువు ఔన్నత్యాన్ని జ్ఞానయుక్తంగా వివరిస్తున్న అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్ ✶ హాజరైన కాపరులు ఫోటోలు: 'క్రైస్తవనాడు' ప్రత్యేకం

క్రైస్తవనాడు, విశాఖపట్నం

అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్ వక్తగా సర్వసత్య మహాసభలు మల్కాపురం, గ్రేటర్ విశాఖలో మూడురోజులు ఘనంగా జరిగాయి. వర్షాలవల్ల అంతరాయం కలుగునేమో అన్పించింది. అయినను ప్రభువు తన మహాకృపను బట్టి ఘనంగా జరిగించారని చెప్పున్నారు. రెండవరోజు ఉదయం బైబిల్ స్టడీలో అపో॥రంజిత్ ఓఫిర్ యేసుక్రీస్తును గూర్చి ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు నిత్యుడగుతండ్రి, సమాధాన కర్తయగా అధిపతియని సంపూర్ణంగా వివరించారు. వివరణ ఆద్యంతం ఎంతో జ్ఞానయుక్తంగా అనిపించినదని వచ్చిన వారెందరో చర్చించుకున్నారు. సభలలో ప్రసంగాలు కూడా అంతా జ్ఞానయుక్తంగా బోధించబడ్డాయా తెలుస్తోంది. ఆయన గ్రేటర్ విశాఖలో అనేక ప్రాంతాలయందు బైబిలును జ్ఞానయుక్తంగా వివరిస్తే బాగుండుననే అభిప్రాయం కూడిన యున్న వారందరిలో స్పష్టంగా కనిపించింది. పాస్టర్ వేల్పుల సత్యనారాయణ ఓఫిర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర జిల్లాల ఛైర్మన్‌గా ఇటువంటి మరెన్నో సభలు అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్‌చే జరిగించాలని వచ్చిన పాస్టర్లలో అధికశాతం అభిప్రాయపడ్డారు.


RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" -బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH
e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి -బైబిల్

సంప్రదించండి : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం - 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!


**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్త్రీలు

ధారావాహికం-11

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

- ఎడిటర్

విశ్వవ్యాప్తంగా అనేకులను తనకు సాక్షులుగా ఉన్నత స్థితిలో నుంచిన

విశాఖలో ఉన్న

# సెయింట్ ఆంథోనీ

ఉన్నత పాఠశాల

క్రీ॥శ॥1970-85లలో ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్‌గానున్న

## ఫాదర్ జోజిబాబు సేవలు ఎంతో శ్లాఘనీయం!!

### మరచిపోలేని పూర్వ విద్యార్థులు-మరువరాని ఆ దినాలు

(గత సంచిక తరువాయి...)

విద్యార్థులకు ఆయన ప్రోత్సాహ పరుస్తూ ఒకప్పుడు నేను కూడా ఈ స్కూళ్ళోనే చదివాను నేడు మీకు ప్రధానోపాధ్యాయునిగా వచ్చాను అని చెప్పేవారు. ఆ విధంగానే ఉన్నతంగా విద్యార్థులెదుగుటకు కావలసిన అన్ని సదుపాయాలు చేకూర్చుటయందు ఆశక్తి చూపి నెరవేర్చేవారు బాగుగా చదివిన వారిని చదువులో మరిన్ని మెళుకువలతో ప్రోత్సాహపరిచేవారు. చదువని వారిని స్పెషల్ క్లాసులతో తన శాయశక్తులా ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు తన సమయాన్ని వెచ్చించేవారు. అందరిని ప్రేమతో చూచుటయందును, ఎదుటివారిని గౌరవించుటయందును, ఆయనను మించినవారు లేరని అప్పట్లో చెప్పుకొనేవారు. స్కూలు మొదలైన తరువాత నెమ్మదిగా వచ్చువారికి ఆయన కడబడ్డే చాలు వారు ఒకటే పరుగుతో క్లాసుల్లోకి వెళ్ళుట నాకింకా ఇప్పటికిని గుర్తే. ఫాదర్ జోజిబాబు చదువుకెంత ప్రాధాన్యత నిచ్చారో స్పోర్ట్సుకి అంతే ప్రాధాన్యత నిచ్చేవారు. క్రీడలయందాశక్తి గలవారిని గుర్తించి ప్రత్యేకంగా ప్రోత్సాహపరచేవారు. వారికి కావలసిన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పరచేవారు. అందుకు నిదర్శనంగానే ఆయన వచ్చిన తొలి సంవత్సరమే ఫుట్‌బాల్ ఆటలో సెయింట్ ఆంథోనీ విద్యార్థులు విశాఖ స్కూళ్ళ చాంపియన్‌షిప్ గెల్చుకున్నారు.

స్కూలు మరెన్నో క్రీడా అవార్డులు సంపాదించుటకు కారణమయ్యారు జోజిబాబు. క్రీడలే కాకుండా కళలయందును, విద్యార్థులను ప్రోత్సాహపరిచేవారు. నాటికలు, మోనోయాక్షన్స్ వేయించేవారు. స్కూలు ఆవరణలో గల హాలునందు అప్పుడప్పుడు విద్యార్థుల సంతోషం కొరకు దేశభక్తి, దైవభక్తిగల చిత్రాలను ప్రదర్శింపజేసేవారు. ఆయన విద్యార్థులను అన్నివిధాలా ప్రోత్సాహపరిచేవారని చెప్పుటకు మచ్చు తునకలుగా నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో గల విద్యార్థులే ఆయనకు సాక్ష్యంగా నిలుస్తారు. ఇది చదువుచున్న మీరును వారిలో ఒకరై ఉండవచ్చును. ఆయనను గుర్తు చేసుకుంటూ ప్రార్థించండి.



ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ జట్టుతో...

ఫాదర్ జోజిబాబు నేడు భీమునిపట్నం ఆర్‌సిఎమ్ బాలుర హాస్టల్ నందున్నారు. ప్రశాంతజీవనం గడుపుతున్నారు. తన జీవనయాత్రలో 70 దశకంలోకి అడుగుపెడుతున్నారు. క్రైస్తవనాడు ఎడిటర్‌ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడుటకు అవకాశం ఇచ్చారు. ఆయన గూర్చి వ్రాయుటకు నేను వచ్చానంటే ఆయన నాతో ఒకే మాట చెప్పారు. మనల్ని మనం హెచ్చించుకోకుండా ప్రభువుకు మహిమగా మన జీవితాల్ని తగ్గించుకుంటూ జీవించాలి. మనవలన ప్రభువుకేమాత్రం మహిమ వచ్చినా



ఫాదర్ జోజిబాబు
మాజీ కరస్పాండెంట్ & ప్రధానోపాధ్యాయులు

మన జీవితం ధన్యమైనట్లేనని చెప్పారు. మనవలన ప్రభువు ఘనపరిచబడితే ప్రభువు ఉద్దేశాలను మనం ఆచరించినట్లేనని చెప్పారు. ప్రతిక్షణం ఆయనకే మన వలన మహిమ రావాలని ఆయన గూర్చే అనుక్షణం జీవించాలని చెప్పారు.

ఆయన ప్రధానోపాధ్యాయునిగా ఉన్న రోజుల్లో జాతి, మతం, కులం అని విద్యార్థుల్లో ఆలోచనలు రానిచ్చేవారు కారు. అందరిని సమదృష్టితో చూసేవారు. నాలాంటి క్రైస్తవేతరులైన విద్యార్థులెందరికో ఆయన సహాయమందించి చదివించారు. ఆనాడు క్రీస్తు నెరుగని వాడినైనా ఆయన సహాయం పొందిన వాళ్ళలో నేనూ ఒకడినే అని చెప్పుకొనుటకు ఎంతో ఇష్టపడుతుంటాను. నేడు క్రైస్తవుడనై క్రీస్తు మార్గాన్ని అనుసరించు వారిలో నేనున్నానని ఆయనకు చెప్పినపుడు సంతోషిస్తూ... జాగ్రత్త! నీ బ్రతుకు కాలమంతా క్రీస్తును మహిమపరచుటలో భయభక్తులు కలిగి జాగరూకతతో ఉండమని దీవిస్తూ హెచ్చరించారు.

ఆయనలాంటి అనితర సాధ్యున్ని ప్రధానోపాధ్యాయులుగా పొంది చదువుకున్న మాబోటి వారందరు ధన్యులమని తలుస్తూ.... నాకట్టి భాగ్యాన్నిచ్చిన యేసుక్రీస్తుకు స్తోత్రములు చెల్లిస్తున్నాను. మా కొరకు ప్రార్థించండి!

✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

దేవుని గూర్చి సంపూర్ణంగా బయలుపరుచు గ్రంథమే బైబిలు. అంతటి శ్రేష్టమైన గ్రంథాన్ని కలిగియున్న మనమే దాని చదివి గ్రహించుటకు ఇష్టపడకుంటే ఎలా? బైబిలు శ్రేష్టత్వం లోకానికి తెలిపేదెవరు? క్రైస్తవకుటుంబాలలో బైబిలునందున్న లేఖనాలు మానవ జీవన విధానాన్ని శాసించి సక్రమంగా నడిపేవని తెలుసుకుని ఘనపరుచువారెందరు? కుటుంబ సభ్యులలో బైబిలు చదువరులెందరు? ఇవన్నియు శేష ప్రశ్నలే. బైబిలునందున్న దేవుని మనస్సు అర్థం చేసుకొని బోధించు కాపర్లు ఎక్కడో అరకొర కనబడ్తుంటారని మిగిలిన వాళ్ళందరు డబ్బులు దండుకొని కుటుంబాలను పోషించుకొనుటకే కాపర్ల అవతార లెత్తుతుంటారని విశ్వాసుల్లో బలంగా ఈ మధ్యకాలంలో వినబడ్తుంది. బైబిలు పరిశోధకులు లేఖనాలను పరిశోధించి వాటి అర్థాలను వివరించినా ఈ కాపర్లు వినిపించు కోరని పరిశోధకులు చెప్తుంటారు. కాపర్లధోరణి ఎంతసేపు విశ్వాసుల ఇళ్ళచుట్టూ తిరుగుతూ సభ్యుల సంఖ్య పెంచుకొనుటకే బహు ప్రాముఖ్యత నిస్తారని వినికిడి. మిడి మిడి జ్ఞానం గల కాపర్లకు ఎవరైనా లేఖనాలను ఎత్తిచూపించి విశదీకరించినా వారు విన్పించు కోరని తెలుస్తుంది. వారెంతసేపూ విశ్వాసులకు ప్రార్థన చెయ్యండి. ప్రభువిస్తాడు అని చెప్తూ పబ్బం గడిపేస్తారని చెప్తుంటారు. అదే వీరి అవుసరాలకొరకైతే ధనవంతులైన క్రైస్తవుల ఇంటికి తిరగని రోజంటూ ఉండదని అప్పుడు వీరికి ప్రార్థన చెయ్యాలని గుర్తుండదా అని విశ్వాసుల్లో అధికశాతం వారి అభిప్రాయం.

**ఎవరైనా ఎక్కడైనా ధనవంతులైన క్రైస్తవులు సహాయం చేస్తున్నారని వింటే చాలు తమకు తగినంతున్ననూ ఏమీ లేనివారిగా వారిదగ్గర చెప్పుకుంటూ బ్రతుకు బండి లాగిస్తారనేది బహిరంగ రహస్యం. ఇటువంటివారు సుమారు 20 శాతం వరకు లేక 40 శాతం వరకూ ఆంధ్రాఅంతటా ఉన్నారని ఒక అంచనా. వీరిలో ఇంకొక విశేషముందుని కూడా చెప్తుంటారు.అదేదనగా ఆ ధనవంతులు సహాయం నిలిపివేస్తే లేక తగ్గించినా మరొకరు ఇస్తున్నారని తెలిస్తే చాలు ఏ మాత్రం సిగ్గు బిడియం లేకుండా వారి పంచన చేసి పబ్బం గడిపేస్తుంటారని చిరు కాపర్లు బహిరంగంగానే చెప్తారు.**

ఎందుకంటే వీరు కారు, మోటారు సైకిలు, నోట్లో నాలుగు ఇంగ్లీషు ముక్కలతో ఉంటారు కాబట్టి ఎవరైనా వీరిపట్ల సుళువుగా ఆకర్షితులవుతారని తెలుస్తుంది. వీరి రాకవల్ల ఆ ధనవంతుని ఎప్పటి నుండో నమ్ముకుని సేవచేసుకుంటున్న చిరుపాస్టర్లు వీరి గాలికి కనబడకుండా పోతుంటారని బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. డాబు దర్పం వెలగబట్టే మధ్యరకం కాపర్లయిన వీరు సువార్త చేయాలని క్రీస్తు నెరుగనివారికి క్రీస్తును ప్రకటించాలనే విషయం ఎప్పుడో మంచిపోయినట్లుగా కన్పడుతుంటారు. వీరు చిరు పాస్టర్లకు సేవలో అడ్డుబండలై వారికందవలసింది గద్దల్లా వీరు తన్నుకుపోతుంటారని చిరుపాస్టర్లు తమ బాధను వెళ్ళగక్కుతుంటారు. కాపర్లలో చిన్నా పెద్ద మధ్యతరగతి బేధాలొచ్చి సువార్త చెప్పుటకు బైబిలును ధ్యానించాలననే ఆశక్తి సన్నగిల్లుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. మానవులకొచ్చే ప్రతి సందేహానికి తగు సమాధానం దైవగ్రంథమైన బైబిలు నందున్నదని తెలుసుకొని చదువువారే ప్రస్తుత పరిస్థితులలో శ్రేష్టులుగా కనబడుతుంటారు. అటువంటివారిని వెదకి తమ చెంతకు పిలిపించుకొని దేవుని మాటల అర్థం వారి ద్వారా విను కుటుంబాలు, ప్రాంతాలు ఆశీర్వాదానికి నోచుకుంటాయనుటలో మనకెటువంటి సందేహముండరాదు. బైబిలును ధ్యానించి బోధించు కాపర్లున్న సంఘాలు, ప్రాంతాలు ఎంతో ధన్యమైనవిగా భావించవచ్చును. అనేకచోట్ల కాపర్లు బోధలో మేము 50,30,20 సంవత్సరాలు బైబిలు చదివాం కాబట్టి బైబిలు మాకు తెలిసినట్లు ఇంకెవరికీ తెలియదని చెప్తుంటారు. అలాంటి వారిని మాకు కొన్ని సందేహాలున్నవి తీర్చండి అని బైబిలును గూర్చి అడిగితే ఏం చెప్పాలో తెలియక ప్రార్థన చెయ్యండి అని చెప్తారు. బైబిలు అన్నిసార్లు చదివాం, ఇన్నిసార్లు చదివాం అని చెప్పుకొను బడాయి వ్యక్తులు మీకును తారసపడే ఉంటారు. ఎవరైనా తెలుసుకోవలసింది ఒకటే బైబిలెన్నిసార్లు చదివాం అని కాదు. ఎంతవరకు అందున్న దేవుని మనస్సు మనం గ్రహించాం! అన్నది ముఖ్యం. అలాగున గ్రహించువారెందరో ఆంధ్రాఅంతటా అచ్చటచ్చట దర్శనమిస్తుంటారు. వారిని పిలుపించుకొని బోధింప జేస్తుంటే వారి బోధనల వివరణలు విన్నవారెందరో క్రీస్తును గూర్చి ఆలోచించి తమ మనస్సులను మార్చుకొనేవారని సీనియర్ విశ్వాసులు ఖండితంగా చెప్తుంటారు. అటువంటి వారినొదిలి ధన సంపాదనకే విదేశీ బోధకులను రప్పించుకొని బోధింపజేస్తున్నారని అందువలన ఆటంకాలు ఏర్పడుట జరుగుతుందని భావిస్తున్నారు. విదేశీ బోధకులు వచ్చి బోధించుట తప్పందామా అంటే అదెంతమాత్రం తప్పుకాదు. కాని వారు వచ్చి ధైర్యంగా బోధించి వెళ్ళునట్లు తగు ఏర్పాట్లతో రావాలని అత్యధిక శాతం క్రైస్తవుల అభిప్రాయం. లేకపోతే అర్థాంతరంగా సభలు ఆపివేయబడుచున్నాయని దానివలన క్రీస్తుకు మహిమ రాకపోగా క్రైస్తవులకు అపకీర్తివస్తుందని ప్రభువును ప్రేమించువారెందరో తమ బాధను వ్యక్తపరుస్తున్నారు. ప్రియులారా! వ్రాయబడిన కథనాలేవైనా మనమంతా కూడి క్రీస్తును బలంగా ప్రకటించుకొనుటకేనని సవినయంగా తెలియజేస్తున్నాం. ఎందుకంటే క్రీస్తు సువార్త చేయు మనందరం ఎలా బ్రతకాలో సువార్తెలా చేయాలోననే విషయం దేవుడు తన గ్రంథమైన బైబిలునందు అనేక లేఖనాలను ముందు జాగ్రత్తగా వ్రాయించాడు. ఆయన భవిష్యత్తు ఎరిగినవాడు కాబట్టి. మనమువి ధ్యానిస్తే చాలు సువార్తెలా చేయాలో, తెలుస్తుంది

**సువార్త చెయ్యాలి కదాయని మనకిష్టం వచ్చినట్లు చేస్తే భారత రాజ్యాంగాన్ని మీరుటకు అవకాశం ఎక్కువ. అదెంతమాత్రం మంచి పరిణామం కాదు. బైబిలు ప్రపంచ రాజ్యాంగాలను తనలో ఇముడ్చుకున్నదిగా చదువరులెవరికైనా స్పష్టపరుస్తుంది!**

ఇందును బట్టియైననూ బైబిలును ధ్యానించి గ్రహించవలసిన అవశ్యకత ఉందని గ్రహించుకుందాం! బైబిలునే గ్రహించి గౌరవించని క్రైస్తవులెవరైనా దేశసార్వభౌమత్వాన్ని ఎలా గౌరవించగలరని దేశాభిమానం గల క్రైస్తవుల ప్రశ్న. "క్రైస్తవులు బైబిలును సర్వోన్నతమైనదిగా భావిస్తే వారు సర్వోన్నతుని వారసులుగా తీర్చిదిద్దబడుతారనుటలో ఎటువంటి సందేహమును లేదు"

**✶ యెహోవాను ప్రేమించి ఆయన "వాక్యమును విని" ఆయనను హత్తుకొనునట్లును "జీవమును కోరుకొనుడి"**

పైన వివరించబడినటువంటి వారుంటే రాబోవు రోజుల్లోనైనా వారు "ప్రభువు కొరకు మాత్రమే" బలమైనసాధనాలుగా వాడబడాలని ఆశిద్దాం.

RNI APTEL/2006/17980



# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారి దేవుని కార్యాలు

## ✝ పిఠాపురం దరి "నవఖండ్రవాడ"లో 02-05-07న సేవకుల సదస్సు
## ✝ శ్రీకాకుళం నందు 07-05-07న పాస్టర్ల కాన్ఫరెన్సు
## ✝ ఆకివీడు నందు 09-05-07న ఘనంగా జరిగించిన యవ్వనస్థుల కూడిక

### పిఠాపురంలో....





పిఠాపురం క్రైస్తవనాడు ప్రతినిధి : పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో నవఖండ్ర వాడలో పాస్టర్ల ఫెలోషిప్ బహుఘనంగా జరిగింది. పరిసర ప్రాంత క్రైస్తవులెందరో కూడిన సదస్సు ఆద్యంతము దైవమహిమను కనబర్చు విధంగా జరుగుట మంచి పరిణామం. సేవకులందరు ఐక్యతతో సంతోషించుట స్పష్టంగా సదస్సులో కనబడింది. అందుకు తగ్గట్టుగానే వారు బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారిని ప్రసంగించుటకు ఆహ్వానించుట ఎంతైనా అభినందించదగినదే. హెచ్చరికా పూర్వక వాక్యములతో బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ ప్రసంగం మొదటినుండి చివరివరకు సాగింది. గంటన్నర సమయం అప్పుడే అయిపోయిందా అన్నట్లు ప్రసంగించుట ఆయనకున్న దైవ ప్రేమను చాటి చెప్పిందనిపిస్తుంది. ప్రసంగానంతరం పాస్టర్ దంపతులు వారి బిడ్డకు నామకరణం కూడా బిషప్ డా॥ కె.జాన్‌పీటర్‌చే జరిపించి తమ సమయోచిత ప్రవర్తనను చాటుకున్నారు. అనేక ప్రాంతాల కాపర్లు సదస్సునందు పాల్గొని బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు జరిగించుచున్న దేవుని కార్యాలు అనన్య సామాన్యమని ఇంతవరకు ఎక్కడా చూడలేదని చెప్పుట ఆలోచించదగిందే. ముందు ముందు మరెన్నో ఇటువంటి కార్యాలు యుపిఎఫ్ వారు జరిగించాలని మనః పూర్వకంగా ప్రార్థించవలసిన అవుసరత మనందరకు కలదని ప్రార్థిద్దాం!

### శ్రీకాకుళంలో....






శ్రీకాకుళం, క్రైస్తవనాడు ప్రతినిధి : బిషప్ డా॥ కె.జాన్‌పీటర్, యుపిఎఫ్ వారిని గూర్చి ఒక మంచి సాక్ష్యం బహుళ ప్రాచుర్యంలో ఉంది. అదేదనగా ఆయన అడుగు పెట్టిన ప్రతి ప్రాంతం ఆశీర్వాదానికి నోచుకుంటుందని, అసలే వెనుకబడిన జిల్లా, జిల్లాలో అనేక ప్రాంతాలు వెనుకబాటుతనాన్ని కనబరుస్తాయి. శ్రీకాకుళం ఈవిధంగానైనా అభివృద్ధి చెందితే సంతోషించని వారెవరు. మరెంతో అభివృద్ధి చెందాలని ఇప్పటినుండైనా క్రైస్తవులంతా కూడి ప్రార్థించాలని పాల్గొన్న వారనేకులు అభిప్రాయపడ్డారు. బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ కూడా తమ ప్రసంగంలో నేడు నిజామాబాద్‌లో జరుగవలసిన కార్యక్రమం అనివార్య కారణాలవల్ల మీ ప్రాంతానికి మారిందని అది దైవచిత్తమేమోనని అభిప్రాయం వెలిబుచ్చారు. లేఖనాలలో గూఢాంశాలను హెచ్చరికాపూర్వకంగా వివరించారు. యుపిఎఫ్ సహవాసి వి. స్టీవెన్ వలన శ్రీకాకుళ ప్రాంత పాస్టర్ల కోరికపై సదస్సు ఏర్పాటు చేసారు. డెవలప్‌మెంటుకు అధిక ప్రాధ్యామత నిచ్చే బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ దైవికంగా ప్రాంతాన్ని డెవలప్‌మెంటు చేస్తారని అధికులు అభిప్రాయపడ్డారు. సదస్సు అనంతరం పాస్టర్లనుండి యుపిఎఫ్ వారు వివరాలు సేకరించి వారిని బలపరచారని తెలుస్తుంది.

### పెందుర్తిలో....







పెందుర్తి గ్రేటర్ విశాఖ, క్రైస్తవనాడు ప్రతినిధి : పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో 2007మే 15 నుండి 17వరకు యుపిఎఫ్ ఫౌండర్ & డైరెక్టర్ బిషప్ డా॥కె.జాన్‌పీటర్ సారథ్యంలో స్థానిక చర్చినందు మూడురోజుల కూటములు ఘనంగా జరిగాయి. పరిసరప్రాంతాలవారు, యుపిఎఫ్ వారు కూడి సభలు ఘనంగా జరుగుటకు అవకాశం కల్పించారు. మధ్యలో వర్షాల వల్ల అంతరాయం కలిగినను మొత్తానికి సభలు జరిగాయి అనిపించారు. విశ్వాసులు భక్తితో ప్రార్థనా పూర్వకంగా ఆరాధనలో పాల్గొనుట ఈ సభలో స్పష్టంగా కనిపించింది. ఆరాధనలో విశ్వాసులు కన్నీళ్ళ పర్యంతమయ్యారు. అటువంటి భక్తి పరులైన విశ్వాసుల ప్రార్థనా శక్తియే కాపర్లకు పెట్టుబడి. వారే లేకుంటే సోమరులైన, అనేక కాపర్ల పరిస్థితి ఏమవుతుందోననే వాఖ్యలు బహుజోరుగా వినబడ్డాయి.

### ఆకివీడులో....



ఆకివీడు, క్రైస్తవనాడు ప్రతినిధి : ఉదయకాలసమయమే ఎండవేడిమితో ఒకరోజు యేసుతో యవ్వనస్థుల కూడిక ప్రారంభించబడింది. సదస్సు జరిగినంతసేపు ఎండవేడిమి, ఆవిర్లు ఒంట్లో నుండి వచ్చేస్తున్నాయా అనిపించింది. అంతటి వేడిలోను సుమారు మూడువేలమంది కూడుకున్నారు. వారందరికి చల్లదనాన్నిచ్చే లేఖనాలను బోధించుటకు, బలపర్చుటకు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు విచ్చేసారు. సదస్సు యవ్వనస్థులతో పాటు విశ్వాసులతోను నిండిపోయింది. ఎండవేడిమి ఎంతున్ననూ చివరివరకూ అందరూ లీనమై ఆలకించునట్లు ప్రసంగించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఎంతైనా అభినందనీయులు. ఆయన ప్రసంగం మొదలు పెడ్తే ఆగునంతవరకును దైవావేశం ప్రస్ఫుటంగా అందరకును తేటగా కనబడ్తుందని ఆంధ్రా అంతటా ప్రశంసించబడతారు. అందువల్లనే ఆరోజు ఎండవేడిమి ఎవరికిని తెలియకుండానే సదస్సు బహుఘనంగా జరిగింది. యుపిఎఫ్ వారు దైవ కార్యాలయందు కనబర్చు ఆశక్తి ముందు ఇటువంటివేమీ కానరావని ఆనాడు కూడిన వారందరికి తెలిసిందని చెప్తున్నారు. మరెన్నో దైవకార్యాలు జరుపుటకు తగు బలం,శక్తి యుపిఎఫ్ వారికి కలుగునట్లు ప్రార్థించాలని కూడిన వారందరూ విన్నవించారు.



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20